ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

తమిళ జాతీయ కవి సుబ్రహ్మణ్య భారతి

ఈ వారం భారతదేశమంతటా తమిళకవి సుబ్రహ్మణ్యభారతి వర్ధంతి ఉత్సవాలుజరిగాయి. ఆయన క్రీందటి శతాబ్దిచివర, ఎట్టాయపురంలో జన్మించి, 39 సంవత్సరాలు జీవించి సరిగా 1921 సెప్టెంబరు 11 వ తేదీని పరమపదించారు. ఆయన జ్ఞాపకార్థం ఏటేటా తమిళులు వార్షికోత్సవ సభలు జరిపి ఆయనపాటలు పాడి, ఆయన కావ్యపఠనం చేసి ఆరాధిస్తూ ఉంటారు. ఈ నాడు తమిళనాడు కంతకీ జాతి, మతకులభేదాలు లేకుండా అందరికీ అత్యంత ప్రియమైన సాహిత్యము సుబ్రహ్మణ్య భారతి సాహిత్యం. ఆయన జాతీయకవి. యుగపురుషుడు, అధునికతమిళసాహిత్యోదయానికి ప్రధాతా. అయితే ఆయన జీవించిన్నల్పకాలంలోను ఇంత సన్మానంపొందలేదు. ఈ జాతీయ కవి సరస్వతి వరించిందికాని లక్ష్మీదేవి వరించలేదు. ప్రతికవ్వాళ్ళు అష్టకష్టాలుపడి. ఆరోగ్యము సరిగాలేక భౌతికసౌఖ్యాలేపోయినకి ఆధ్యాత్మిక చింతనతోను, దేవాంతభావములతోనులవే ఆధారాలుగా జీవించాడు.

ఈ నాడు తమిళులేకాక సుబ్రహ్మణ్య భారతి కవితను అన్ని ప్రాంతాలవారు ప్రశంసిస్తున్నారు. ఆతని కవితాఖండాలు ఇంగ్లీషు, ఫ్రెంచిభాషల లోనికి అనువాదంచేసి యునెస్కో ప్రకటిస్తున్నది. ఈ సంవత్సరం లండన్ రేడియో బి.బి.సి లో భారతినిగూర్చి ఎక్కువ

"శ్రీ వాత్సవ"

విమర్శ ఆంగ్లంలో ప్రసారం చేశారు. ఢిల్లీలో, కలకత్తాలో, బొంబాయిలో, లండన్‌లో తమిళ సంఘాలు ఆయన వర్ధంతి ఉత్సవాలు జరిపి ఆయిన్ని స్మరించాయి.

ఈ నాడు అందరికీ అభిమానపాత్రుణ్ణి చేసిన యీకవి లక్షణాలేవో ఒక్కసారి పరిశీలనచేస్తే మన తెలుగు కవులకు, సాహిత్యపరులకు గమనీయమైన కొన్ని విశిష్టగుణాలు గోచరిస్తాయి.

సుబ్రహ్మణ్యభారతి తమిళసాహిత్యంలో ఉదయించిన ఒకవేగుచుక్క. అంతవరకు తమిళ సాహిత్యం మన ప్రబంధ సాహిత్యంలాగున అనాజశృంగారవర్ణనలతో గ్రాంథిక సమాసభూయిష్టమై నవభావాలో ఎవరికీ అర్థంకాని ధోరణిలో ఉండేది. అభాసను ఈ సమాసశృంఖలాశృంఖలనుండి తొలుతొల్త విడిపించినవాడు "భారతి". అంతేకాదు అప్పటికి తమిళదేశంలో విద్యావంతులకు ఆంగ్ల, సంస్కృత భాషల యెడల ఉండే గౌరవం తమిళ భాషమీద ఉండేదికాదు. "తేనోడుమ్ పైంతమిళ్" తేనెలొలుకు తమిళ పలుకులనీ, మనకుతెలిసిన అన్నిభాషలలోను తమిళమేసొగసు యినభాషయనీ తమిళభాషాభిమానం జాలువారేటట్టు "భారతి" చక్కనిపాటలు వ్రాసిప్రబోధం చేశాడు. అతని భాష తేనెతేటల. సులభంగా అందరికి తెలిసే చిక్కని చక్కని పదాలుంటాయి. డొంక తిరుగుడు మచ్చుకయినా ఉండదు. ఆ పాటలు ఎవరైనా పాడుకోవచ్చు. "భారతి" 1905 లోనే కవితచెప్పడం మొదలుపెట్టి "వందేమాతరమ్" ఉద్యమం గూర్చిగానంచేశాడు అంతవరకు ప్రజలలో అణగిమణగియున్న స్వాతంత్ర్య భావాలకు "భారతి" తొలిసారి రూపకల్పన చేశాడు.

స్వాతంత్ర్యము స్వాతంత్ర్యము
పెరయాలకుపులయాలకు,తియాలుపిడుదలే
పరదలకు కురవలకు మరవలకు విడుదలే
స్వాతంత్ర్యము స్వాతంత్ర్యము అందరికీ విడుదలే.

అనినామంచేసి లూ దేశంలోమనం యెవ్వరికీ బానిసలుగా ఉండము. ఈ జీవన్మృతి భరించం అంటూ దీక్షవహించి ఎన్నోస్వతంత్ర గీతాలు పాడాడు. ఆయన అప్పటి ఆచార్యవహారాలమీద, అర్థికవిధానంమీద, రాజకీయప్రభుత్వంమీద అన్నివిధాల తిరుగుబాటు చేశాడు. 1908 లో ఆతడు సంపాదకుడుగా ఉండి ప్రచురించిన ఇండియా పత్రికలు సింహగర్జనవంటి తన రచనలు ప్రకటించి స్వల్పకాలంలోనే ప్రఖ్యాతి పొందాడు.

1908లో జాతీయోత్సవములు అనేపేరుతో ఆయన మొదటిపుస్తకము ప్రచురణఅయ్యింది. అప్పుడే "జ్ఞానరథము" అనుపేరుతో ఒక ధ్వని ప్రధానమైన వచన కావ్యము రచించి క్రొత్తప్రయోగంచేశాడు. తరువాత పుదుచ్చేరీలో ప్రవాసిగావుండి అరవిందయోగి ప్రభావంలోకి వచ్చాడు. పుదుచ్చేరిలో నున్న పదేండ్ల ప్రవాసంలోను "భారతి" తన కావ్యరచనలు చేశాడు. వీనిలోముఖ్యమైనవి "పాంచాలీశపథము" అను పద్యకావ్యము. "కుయిల్" అను ఖండకావ్యము.

1919లో భారతి మహాత్ముని దర్శనంచేసుకొని కొంచంసేపుమాత్రం అయనలోముచ్చటించాడు. కాని ఆనాటి సందర్శనభాగ్యము అతని జీవితంమీద చాలాబాగానదిచేసింది. మహాత్ముని మీద భారతిప్రాసిన "పంచకము" అనుపాటలు ప్రాసి మహాత్ముని ఉద్యమమును ప్రశంసించాడు

హో మహోదయుడీగిను మహాద్యమమొక్క
మహాత్మరాశక్తి హిం
సామరణమ్ముతోన్ విడిచి సత్యముతోడ సహింపలోడ
గ్రామ మొదర్చి దేశము స్వరాజ్యము దాన్య విముక్తిపొందంగా
నీమము చేసికొన్న గణనీయు సుధర్మము పుణ్య కర్మముల్.
యుద్ధం పుత్రికాగానే "భారతి" పుదుచ్చేరి నుండి వచ్చివెంతవాలము కారాగారశిక్ష అనుభవించాడు. తరువాత విడుదలపొంది చాల పదనరచనలు చేశాడు. పిమ్మట కొంతకాలం జబ్బుతో బాధపడి 1921 సెప్టెంబరు 11వ తేదీన దివంగతుడయ్యాడు

"భారతి" కవిమాత్రమేకాదు, స్వాతంత్ర్య యోధుడు, విప్లవయోగి. గొప్పవేదాంతి. భవిష్యత్తులోనికి చూచినద్రష్ట భారతదేశం తప్పక స్వాతంత్ర్యం పొందితీరుతుందని ఆనాడే కలలుగాంచాడు.

జాతీయమహాకావ్యమింగూర్చి ఆయనవ్రాసిన పాటలలో ఆయనవ్రాయదం ఉద్యోగంతో పాటు వారుకూ ఉంటుంది. ప్రతిభారతీయుడ్డి అతనిపాటలు లేక వలుకరించి ముందంజవేయమని పలుకరిస్తున్నట్లు ఉంటాయి.

ఈ దేశం మాదేశం భారతదేశం
ఏ భయము భీతిమమ్ము బెదరించదులే
ఏ ద్వేషము కోపము ఏమము ఆవరించదులే
హిమవత్ శిఖరాలన్నీ నివారిస్తాము
సముద్రాల మానాకెలు నడిపిస్తాము
సమస్త భారతము మాకు దేవాలయము
ఆడిపాడి భారతాంబ అర్చిస్తాము
ఈదేశం మాదేశం భారతదేశం.

భారతదేశం పరదాస్య విముక్తి పొందినతరువాత నవభారతము నిర్మించడానికి ప్రజలందరినీ ఉద్యుక్తుల్ని కమ్మని తనాడే "భారతి" ప్రభోధించాడు.

కరగించిన ఉక్కుచేరు
పొరలి పొర నివ్వరేడి,
మరలు యంత్ర సామగ్రి
మరింతలుగా జేయండి
చెరకు గడల రసంపిండి
చక్కెర మడి పోయండి.
సముద్రాల వలలు వేసి
మంచి ముత్తెములు తెండి
వేల కొలది పనులు మనకై
ఎదురు చూచు కొనుచున్నవి.
నూనట కొనల చెమట వాప్పి
శ్రమించండి శ్రమించండి
మీ జనతా శక్తి కిదే
ప్రకటనల పాడులను
మీ సృజనా శక్తి కిదే
ప్రతిష్టులను పాతగలను.

ప్రజలను శ్రమించండని ప్రభోధించి "భారతి" ఊరుకోలేదు. శ్రమించిన దానికి ఫలంకలుగుతుందని ముందే వాగ్దానం చేశాడు

మనమంతా ఒకజట్టు ఒకకట్టు ఒకసంఘం
అందరిదిఒకదేశం, ఒకకోవ ఒకోత్సవ
ఈ భారత భూ సీమకు మనమంతా పాలకులం
మనమంతా పరిపాలకం మనమంతా "మారికుంం"

సమానత, స్వతంత్రత, సౌభ్రాతృత్వము నివాడో భారతి ప్రబోధించాడు. ఆనాడు కన్నబంగారు స్వప్నాలు నలభై యాభై యేళ్ళక్రితం పాడిన పోహానంలోని పిఠాలు-నాటే ఉండిపోయాయి స్వాతంత్ర్యంవచ్చిన తరువాత అవన్నీ ఒకొక్కటే నిజమయ్యాయి. నిజమైనట్లు "భారతి"యే స్వయంగా ఒకపాటవ్రాశాడు.

కలలన్నీ నిజమాయెనే చెలియా అనిదాదు పల్లవి. "భారతి" జాతీయ కవిగా మంచిపేరు గడించినా అతడు ఉత్తమ భావాలు అతిసుమమారంగావెప్పిన ఆధ్యాత్మికవి యని కూడా ఒప్పుకోవాలి. "భారతి"గొప్పభక్తుడు. లద్యయితవారి ఆయన భక్తిభావములు భగవంతుని ఒకపేరుబాలునిగా ఒకమందిరిగా ఒకస్నేహితునిగా, ఒకఅనుసరునిగా ఒక మాతాస్వరూపినిగా ఊహించుకొని, "కన్నన్ పాట్టుగల్" రచించాడు.

ఏపాటకు ఆపాట అతిలలితమైన భావాలతో తొణికిసలాడుతూ వుంటుంది.

నల్లకాకి నలుపులోన నందలాల నీ
నల్లదనము కావెడును నందలాలా
పచ్చనైన చెట్లలోన నందులాలనీ
పచ్చదనము కానబడును నందులాలా
వినిపించే ధ్వనులన్నీ నందలాలా నీ
వింత వేణునాదములే నందిలాలా
అగ్నిలోన జ్వాలలెట్ట నందలాలా
ఉద్విగ్న హృదయ మధురస్పర్శ నందలాలా!!

"నేనేమీ ఊహించటంలేదు, మీరు నన్ను వదలిపెట్టివెళ్ళిపోతారని తలుచుకుంటుంటే ఏమిటో భయమేస్తుంది: మిమ్మల్ని ఒక్కక్షణం చూడకపోతే, నామనస్సులో మనస్సులేకుండా పిచ్చిఎత్తి ఎట్టుంటుంది. ఏమితోచదు... నాకుఎందుచేతనో భయమేస్తుందండి..' సుగుణ దుఃఖము ఆగటంలేదుదూరాభారంవీటికిమాటికి రావటానికివీల్లేదు నేను తిరిగివచ్చేటప్పటికి చిట్టిపెద్దవాడవుతాడు. మాటలొస్తాయి. చదువుకుంటాడు. నాన్నా నాన్నా అనిపిలుస్తాడు. ఇన్నిరోజులు చిట్టినీ, సుగుణను వదలిపెట్టి ఎట్లావుండగలను! సుగుణ పాపంవెర్రిపిల్ల. ఒట్టిఅమాయకురాలు. నామీద్రేమతప్ప ఇంకొకటితెలీదు. ఎట్లా నచ్చచెప్పటమో అర్థంకావటంలేదు. ఆలోచించుకుంటూనే చప్పున సుగుణనుగట్టిగా హృదయానికి హత్తుకున్నాడు శేషు...

సుగుణకు ఒక్కపనిచెయ్యటానికి తోచటంలేదు. ప్రొద్దస్తమానం భర్తఎదురుగుండా కూర్చోవాలనిపిస్తుంది. ప్రతిక్షణం ఏదోమాట్లాడుతునే వుంటోంది. ఆమాటలకు అర్థాలులేవు. కన్నార్పకుండా భర్తవంకేచూస్తు నిలబడిపోతుంది

తలంటిపోసుకొని పిచ్చిదానిలాగా జుట్టు విరబోసుకొని అద్దంముందు కూర్చుని తలదిక్కుతీసుకుంటోంది. అద్దంలోతన మొహంగంభీరంగా కనిపించింది. చప్పున ఉలిక్కిపడింది. అద్దం గట్టిగాతుడిచి మళ్ళీచూసుకుంది. నేనుకాదుదేనేనా కాదుఅనుకున్నది. విభ్రమంగా కనిపించినతన మూర్తికి, తననిజస్వరూపానికి ఎంతో అంతరం వుంది. పెద్దనిట్టూర్పువిడచి బరువుగాలేచి నిలబడింది.

మెలికలుతిరిగిపోతు సుగుణ రోజులులెక్కపెట్టుకుంటోంది. ఆలోచనల్లో ఆరోజురానేవచ్చింది. కాళ్ళుచేతులు ఆడటంలేదు. ఎంతో భద్రంగా తమపెళ్ళిపోటో శేషుపెట్టెలోపెట్టింది. భర్తకు తలంటిపోసింది. తాను తలంటిపోసుకొని క్రొత్తచీరకట్టుకొంది. ఒక కంటి వెండా ఆనందబాష్పాలు, రెండో కంటివెండా అశ్రుకణాలు. చీటికిమాటికి గడియారం వంక చూస్తుంది. ఆదరాబాదరగా అన్నీసద్దేసింది. భర్తతోపాటు బొంబాయిదాకా వెళ్ళింది. ఇక కొద్దిగంటలుమాత్రమే, తాను భర్తకలిసి మాట్లాడుకోవటం అనుకుంటోంది. కళ్ళుతిరిగిపోతున్నాయి. మనస్సు స్థిమితంగాలేదు. చిట్టిని ఒళ్ళోకితీసుకుంది. అప్పటికప్పుడే ప్రయాణీకులు స్టీమర్లోకి వెళ్ళిపోతున్నారు. శేషుకూడా వెళ్లిగాలేచాడు. సుగుణ కాళ్ళుచేతులు చల్లబడ్డట్లయినాయి.

గట్టిగా రెండుచేతులతోను భర్తను చుట్టేసి "నేను సుగుణను, మీభార్యను. వీడు చిట్టి. మన అబ్బాయి అంటూ గజగజ వణికింది.

శేషు నెమ్మదిగా తడబడ్డాయి.

రెండుడుగులు భర్తతోపాటు సుగుణకూడా ముందుకు నడిచింది. చూస్తూ చూస్తూ వుండగానేశేషుసుగుణకుదూరమయిపోతున్నాడు. రెండు చేతులు బారచాపి, ప్రాదేయపడుతూ నిలబడింది.

(మిగతా 5 వ పేజీలో)

కోటా 'డాం' స్థలంలో రాజస్తాన్ స్త్రీ కార్మికులు మట్టిని తేరవేస్తున్నట్టు పై చిత్రంలో చూడవచ్చును

హరి నాగభూషణ స్మృతి

నాదేన్నాన్వయ పూరుషోత్తమ సుధీంద్రచ్ఛాత వర్యుండు, నా నాదేశ్రుత కీర్తిధుర్యుండు, నితాంతస్తుత్య గాంధర్వవిద్యాదర్శోన్నత జంత్రగాత కలనాయత్తైక చిత్తప్రమేయాదిస్థైర్యుండు, 'నాగభూషణుండు' బ్రహ్మానందమందు నన్దా॥

'హరి' వంశీయుఁ డనన్యగమ్య పదవీవ్యాసంగ సంగీతసాగర సంభావిత కుంభసంభవుఁ. డనేకప్రాద్వివాక్పశస్య రుగుత్తేజిత పాదవేది, కుఁ బ్రస్థానత్రయజ్ఞత్వ శాంకర భాష్యాభిరతిప్రచోదిత మనస్కత్వంపుఁ దాదాత్మ్యమున్॥

వినుటేకాని, కనంగలే దిల, ధనుర్వేదంపు గాండీవి చాలనముం, గంటిమి నాగభూషణు పిడేల్వైనం గమాన్‌చాలనంబును, దానంగన దేవలోకము నభంబున్‌దాఁటి పోఁగంటి, మాయనుభూతుల్‌స్మరణైకగమ్యములు,బ్రహ్మానందుఁడాతండుగాన్॥

అవనిన్ సాటి పిడేలుపల్కులను, రాగాలాపనంబందుఁ బల్లవియందెందుఁ, 'దిరుక్కొడిక్కవలపూర్' లక్ష్మండు 'కృష్ణయ్య' రందవు, నాంగ్లాంధ్ర సురోక్తిసాహితుల, వేదాంతాప్తిఁ బౌరాణిక ప్రవణ, త్వాధ్యకథా, కవిత్వసరణిన్, వాగ్మిత్వపు ద్రీటెటన్?

త్యాగబ్రహ్మ కథాసుధారస సముద్రంబం, దతం డీఁదుచో నాగంబు ల్మెడఁబట్టి యీప్పికొనిరా, న్నందీశుఁ దూఁపందలన్ రాఁగాఁ దన్నటరాజె తానవుగతి న్రాజింప, నద్వైతభాష్యాగమ్యాధ్యమునం, దనన్యమవు బ్రహ్మానందమం దూఁగఁడే?

—శ్రీ నాదెళ్ళ మేధా దక్షిణామూర్తి

నిజ స్వరూపాలు

కథకుడు: ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

ఏమిటో సుగుణకు పాడలోచనలు. ఎట్లా గు ఇంకాజీవించటం! తలుచుకుంటే ఒంట్లోంచి వణుకు పుట్టుకొస్తుంది.

ఏమండీ నన్ను మరచేపోయారా! మీరంటే నాకెంతప్రాణం!మీచరణదాసిని ఇట్లాక్షోభపెట్టడం న్యాయమేనా! ఛీఛీ ఏమిటా ఆలోచన!

పార్శకొస్తున్న కళ్ళనీళ్ళను చీరచెమిట కొంగుతోటేసింది.

మేడపైన గదిలో కిటికీదగ్గర కుర్చీలోకూర్చున్న సుగుణ ఊహలు ఈ దేశంలోలేవు ఎంతో "ధారతి" తమిళుల జాతీయకవిఅని మాత్రం చెప్పనక్కరలేదు. అతడు యావత్‌భారతీయులవి సరోబినిదేవి యన్నట్లు అతడు విశ్వమానవ నిస్వేహంవంటివాడు, ఒకరాష్ట్రానికి ఒక దేశానికి చెందినవాడుకాదు యావత్ ప్రపంచానికే చెందినవాడు అతడు తమిళసాహిత్యపరంతంలో కవికోకిల. లతాని కవిత—ఒక వేనవికి అలుముకొన్న నబ్బుపీలికలకాదు. తొలి జల్లుతోనే కొండలు లోయలు నదులు భూములు ముంచెత్తివేసి, ముత్యాలవాన కురిపించినరిండుతొలకరి. సరోజినీదేవి భారతి గూర్చి చేసినవర్ణన అక్షరాలనిజము.

"ధారతి" కవిమాత్రమేకాదు, స్వాతంత్ర్య యోధుడు, విప్లవయోగి. గొప్పవేదాంతి. భవిష్యత్తులోనికి చూచినద్రష్ట భారతదేశం తప్పక స్వాతంత్ర్యం పొందితీరుతుందని ఆనాడే కలలుగాంచాడు.

జాతీయమహాకావ్యమింగూర్చి ఆయనవ్రాసిన పాటలలో ఆయనవ్రాయదం ఉద్యోగంతో పాటు వారుకూ ఉంటుంది. ప్రతిభారతీయుడ్డి అతనిపాటలు లేక వలుకరించి ముందంజవేయమని పలుకరిస్తున్నట్లు ఉంటాయి.

ఈ దేశం మాదేశం భారతదేశం
ఏ భయము భీతిమమ్ము బెదరించదులే
ఏ ద్వేషము కోపము ఏమము ఆవరించదులే
హిమవత్ శిఖరాలన్నీ నివారిస్తాము
సముద్రాల మానాకెలు నడిపిస్తాము
సమస్త భారతము మాకు దేవాలయము
ఆడిపాడి భారతాంబ అర్చిస్తాము
ఈదేశం మాదేశం భారతదేశం.

భారతదేశం పరదాస్య విముక్తి పొందినతరువాత నవభారతము నిర్మించడానికి ప్రజలందరినీ ఉద్యుక్తుల్ని కమ్మని తనాడే "భారతి" ప్రభోధించాడు.

కరగించిన ఉక్కుచేరు
పొరలి పొర నివ్వరేడి,
మరలు యంత్ర సామగ్రి
మరింతలుగా జేయండి
చెరకు గడల రసంపిండి
చక్కెర మడి పోయండి.
సముద్రాల వలలు వేసి
మంచి ముత్తెములు తెండి
వేల కొలది పనులు మనకై
ఎదురు చూచు కొనుచున్నవి.
నూనట కొనల చెమట వాప్పి
శ్రమించండి శ్రమించండి
మీ జనతా శక్తి కిదే
ప్రకటనల పాడులను
మీ సృజనా శక్తి కిదే
ప్రతిష్టులను పాతగలను.

ప్రజలను శ్రమించండని ప్రభోధించి "భారతి" ఊరుకోలేదు. శ్రమించిన దానికి ఫలంకలుగుతుందని ముందే వాగ్దానం చేశాడు

మనమంతా ఒకజట్టు ఒకకట్టు ఒకసంఘం
అందరిదిఒకదేశం, ఒకకోవ ఒకోత్సవ
ఈ భారత భూ సీమకు మనమంతా పాలకులం
మనమంతా పరిపాలకం మనమంతా "మారికుంం"

సమానత, స్వతంత్రత, సౌభ్రాతృత్వము నివాడో భారతి ప్రబోధించాడు. ఆనాడు కన్నబంగారు స్వప్నాలు నలభై యాభై యేళ్ళక్రితం పాడిన పోహానంలోని పిఠాలు-నాటే ఉండిపోయాయి స్వాతంత్ర్యంవచ్చిన తరువాత అవన్నీ ఒకొక్కటే నిజమయ్యాయి. నిజమైనట్లు "భారతి"యే స్వయంగా ఒకపాటవ్రాశాడు.

కలలన్నీ నిజమాయెనే చెలియా అనిదాదు పల్లవి. "భారతి" జాతీయ కవిగా మంచిపేరు గడించినా అతడు ఉత్తమ భావాలు అతిసుమమారంగావెప్పిన ఆధ్యాత్మికవి యని కూడా ఒప్పుకోవాలి. "భారతి"గొప్పభక్తుడు. లద్యయితవారి ఆయన భక్తిభావములు భగవంతుని ఒకపేరుబాలునిగా ఒకమందిరిగా ఒకస్నేహితునిగా, ఒకఅనుసరునిగా ఒక మాతాస్వరూపినిగా ఊహించుకొని, "కన్నన్ పాట్టుగల్" రచించాడు.

ఏపాటకు ఆపాట అతిలలితమైన భావాలతో తొణికిసలాడుతూ వుంటుంది.

నల్లకాకి నలుపులోన నందలాల నీ
నల్లదనము కావెడును నందలాలా
పచ్చనైన చెట్లలోన నందులాలనీ
పచ్చదనము కానబడును నందులాలా
వినిపించే ధ్వనులన్నీ నందలాలా నీ
వింత వేణునాదములే నందిలాలా
అగ్నిలోన జ్వాలలెట్ట నందలాలా
ఉద్విగ్న హృదయ మధురస్పర్శ నందలాలా!!

ఏమిటో సుగుణకు పాడలోచనలు. ఎట్లా గు ఇంకాజీవించటం! తలుచుకుంటే ఒంట్లోంచి వణుకు పుట్టుకొస్తుంది.

ఏమండీ నన్ను మరచేపోయారా! మీరంటే నాకెంతప్రాణం!మీచరణదాసిని ఇట్లాక్షోభపెట్టడం న్యాయమేనా! ఛీఛీ ఏమిటా ఆలోచన!

పార్శకొస్తున్న కళ్ళనీళ్ళను చీరచెమిట కొంగుతోటేసింది.

మేడపైన గదిలో కిటికీదగ్గర కుర్చీలోకూర్చున్న సుగుణ ఊహలు ఈ దేశంలోలేవు ఎంతో మంది ఆడవాళ్ళు తనకంటే అందమైనవాళ్ళు అర్థవగ్గంగా బజార్లవెంబడి ఎంతోవయ్యారంగా ఆడ, మగభేదంలేకుండా నడిచిపోతున్నారు బళ్ళు గలతరించింది.

ఏమా ఏరోజ ఎలాంటిదో! ఈదురుగాలి కొట్టినట్టు ఆలోచనలు ఆపెడా తాపెడాకొడుతున్నాయి. నిలవధొక్కుకోలేక పోతుంది. ఆలోచిస్తున్న కొద్దీ ఆగాధంగాఎంది

మొహంమీదికి వచ్చినజడ్డజుట్టును రెండుచేతుల్తో వెనక్కునెట్టేసి కళ్ళను తుడుచుకొని బరువుగా వెనక్కితిరిగింది శేషు ఎదురుగా నిలబడివున్నాడు సుగుణ ఉన్నపాంగా అమాంతం శేషు మీదపడి భోరుభోరున ఏడ్చింది శేషు ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు

నన్ను మరిచేపోకండి. 'గజగజవణుక్కుంటు గట్టిగా చుట్టేసింది శేషు కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగినాయి.

'పిచ్చిదానా! ' ఇంకా యేమి ఒసలేక పోయాడు. అట్లాగే సుగుణ తలెత్తి, భర్తకళ్ళల్లోకి దీనంగాచూసింది నీవెందుకట్లా ఉహిస్తున్నావో వాకు అర్థంకావటంలేదు అన్నాడు.

సుగుణకు ఎంతో తప్పుగా తోచింది.

కార్పొరేషన్ విధించిన కొత్త పన్నులు నిరసనగా న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ హాలుముందు మంగళవారంనాడు 500 గాడెదలు వరుసల్లో నిలబెట్టబడిన అపూర్వ దృశ్యం

నారాయణదాసుగారి హరికథా కథనము

రచన: శ్రీ మరువాడ వెంకట చయనులు [బి. ఏ. బి. ఎల్.]

ఆంధ్ర దేశములో పల్లెటూళ్ళయందేమి పట్టణములందేమి అనేక విధములయిన విద్యాప్రదర్శక వినోదములుకలవు బొమ్మలాటలు నాటకములు వీధి భాగవతములు, పురాణములు చదువుచు అర్థముచెప్పుట ఆడుచు పాడుచు భజన చేయుట, పాటకచేరీలు, ఉపన్యాసములు అష్టావధానములు మొదలగునవి కలవు. కాని యీ విద్య కలవడిన వారా విద్యా ప్రదర్శన మొనరించుటే కాని రెండవదానిజోలి పోలేరు. పురాణము నొకడు చదువగా నింకొక డర్థము చెప్పును. పురాణరాయములని పేరు పొందిన వకటి రెండు రాగములలోనే పురాణము తుదముట్టును. కాని రసోచితముగ రాగముల మార్చి సంగీత విద్యా నైపుణ్య మగపరుచుటలేదు. మరియు భజన పదులకు పాటకు లొకచోట జూర్చుని పూర్వరచితమైన పాటల గుంటుకెళ్ళిపోవుట నభలలో నర్థశూన్యముగా నవ్వు చెప్పుటయే గాని మంత్రైవ సాహిత్యజ్ఞాన మగపర్చుటలేదు. విజ్ఞుగా నాడినవాడు పాడలేడు. పాడినవాడాడలేడు. మరియు నాటపాటలు నేర్పినను సాహిత్యజ్ఞానము సున్న. శ్రావ్యముగ పురాణము చదివి అర్థము చెప్పుట—భజన—పాటకచేరీ—ఉపన్యాస మొనరించుట—అష్టావధానము చేయుట మొదలగు పరులన్నియు ప్రత్యేకముగా నొక్కడే చేయగలిగి మెప్పుపొంధజాలిని శ్రీ దాసుగారు ప్రచురించిన సంపుటీ చేసి క్రొత్త వినోదము కల్పించు టొకనింత కాకపోవచ్చును. కాని దేశమునందీ హరికథ యొక్క నూతన విద్యా ప్రదర్శక వినోద మన ఎలెను దీనికి ప్రశస్తమైన సంగీత సాహిత్యములు, చక్కని నృత్యము సర్వరసోపమకూలమగు నభినయ దోరణులు—శ్రోతల మనముల కింపగు మాటల నేర్పు, అన్నిటికన్న నెక్కువగా రమ్యరూపము కావలసిన యంగములు అవన్నియు దాసుగారికి సహజ సిద్ధమగనే యున్నవి — పైగా త్రిస్థాయి గనుక మేఘ గంభీర స్వరము, తత్ఫలితాసుగ్రహము వల్ల కలిగినవి పీటికోడుచు వస్తు కౌశల్య పురానీతిహాస పరిచయము వివిధ భాషా కోవిదత్వము లోకజ్ఞానము దాసుగారు స్వయం కృషివల్ల సాధించెను గనుకనే వీరి హరికథా గానము ఒక దానికన్న నొకటి మించి క్రొంజలుల గొప్ప పలు తెరగులతుదిగరిలించు వంటకంబులతో చేసిన గొప్ప విందువంటిది. హరికథా గానము గొప్ప లాయరువృత్తివలె నెన్నియో ప్రజ్ఞలున్నగాని బాగుగా తెలవేరదు. మరియు నానావిధ ప్రజ్ఞలు యెంత యొక్కువగా యున్నంత మనోహరముగాను జనరంజకముగాను ఉండును.

శ్రీ దాసుగారికి వారి మేధా సంపత్తిని బట్టి వివిధ ప్రజ్ఞలను సంపుటీ చేసి క్రొత్త విద్యా ప్రదర్శకమును కల్పించు నూహ యేటులైననూ కలుగనలసినదే. కాని మొట్ట మొదట హరికథా గానము చేయు నూహ పొడముట కొక యాకస్మికమైన కారణము కలదు. దక్షిణ దేశమున కాలక్షేపము సేయుట కలదు. అనగా కథకుడు యేదేనొక పురాణగాథను మాటలతో విప్పుచుచు. సందర్భాను సారముగ భారత రామాయణాది గ్రంథములోని శ్లోకముల చదువుచుండును. "ఇంద సందర్భంల యెన్న సాన్నార్ త్యాగరాజయ్యర్వాల్" అని భాగవతారు అననానే వారి వెనుక దీక్షితులు శ్యామశాస్త్రిగార్ల కీర్తనలుగాని పాడుచుందురు. అట్టి కాలక్షేపముసేయు కుప్పుస్వామి నాయుడును నొక దక్షిణ దేశపు భాగవతారు విజయ నగరమునకొక గృహస్థునింట కాలక్షేపము సేయుట దాసుగారు చూచెను. అప్పుడు కథ స్వవిరచితమైన పద పద్య గద్యములతో గూడి నడై వృత్తము అభినయము రసాను కూలముగ జోడించినచో రక్తికట్టునని శ్రీ దాసుగారికి తోచెను. అంతట మచ్చునకు ధ్రువ చరిత్రము రచించి పాడియాడి తన స్నేహితుల కొక కోవెలలో విన్పించెను. చాలా బాగున్నదని వారందరు మెచ్చుకొనిరి. శ్రీ దాసుగారి కింగ్రీషు చెప్పించిన అన్న సీతారామయ్యగారు కూడ ఆ ప్రదర్శనము చాటుగా చూచి సభారంజనముచేసి జనవశీకరణ మొనర్చుకొనగల విద్య దేవుడు వీరికి ప్రసాదించినాడు. ఇక వీని నుద్యోగము చేయుమని కోర నక్కరలేదని తృప్తిపొందెను.

హరి కథా కథనము పుట్టుక యిట్టిది?

★

సంగీత సాహిత్యాలు రెంటిలో అఖండ ప్రతిభా సంపన్నులు, 'హరికథా పితామహులూ' శ్రీమ దజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారి జీవితచరిత్ర నుంచి ఈ క్రింది భాగములను మా పాఠకులకు పరిచయం చేస్తున్నాము. లోగడ మా పత్రికలో సమీక్షించబడిన ఈ పుస్తకం కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సుచే ప్రచురించబడింది.

★

దీనిని మీరే కనిపెట్టినారా? అదివర కెన్నడైన కలదా? అని కొందరడిగినప్పుడు దాసుగారు "లేకేమి. చూడు, యెండవేళ పాలుపనుకు లేమియు లేక తీరుబాటుగా నున్న సమయమందు పల్లెటూరిలో రావిచెట్టు నీడను జనసంధర్శ కడియముకట్టి చూడుము, నీవుచు పేనంతిరుచుండగా రొక్క మాల ధారి చేతచెక్కగంధము పూసికొని కాళ్ళకు గజ్జెలు కట్టుకొని వెనుకొకాడు ఆ యని నోటితో, ప్రతి చేయుచుండగా పాడి యాడి యేదో యొక కథ విన్పించుచుట చూడలేదా? వాని వేష గంధమునకు

రచన:
శ్రీ మరువాడ
వెంకట చయనులు
[బి. ఏ. బి. ఎల్.]

మారు మంచి గింధము పూత, నోటి శృతికి తంబురా శృతి మొదలగు పిర్కులు చేసినానే కాని వేరుకాదు" అని హాస్యముగానొకసారి చెప్పెను మరి యొక మారు హరికథానమను వేదములో చెప్పబడె నని బుక్కు లుదాహరించి "ఋజ్జాము సేయు యజమానిని జాగరువు దీక్షలో నుంచుటకు ఇద్దరు బ్రాహ్మణులు వీణాపాణులయి ఆడుచు పాడుచు స్వవిరచితమైన రాజర్షి చరిత్రము విన్పించవలయును. వారు పీతాంబర ధారులు కాపలెను చందన చర్చితో పుష్పమాలాలంకృతులయి యామె పాడి యజమానికిని సభ్యులకు నుల్లాసము కలుగజేయవలెను" అనిసమాధాన మిచ్చెను. పై ప్రశ్నలు లడిగిన వృచ్చకులకి సమాధానము లెంత తృప్తికరముగా నుండెనో యాలోచించ తగినది.

హరికథ యొక్క వ్యుత్పత్తి యెట్టిదైనను హరి కథా కథనము సేయు హరిదాసు ప్రజ్ఞావంతుడైన యెడల నీ విద్యా ప్రదర్శనము లోకోత్తర మనుటకు సందేహములేదు. నాటకములో పలువురు పలుపాత్రల ధరించి వేషములవేసికొని నటించియు చిత్ర విచిత్రము లయిన దృశ్యముల నగవరచియు రసము పుట్టించి జనముల రంజింప చేయుదురు. హరి కథలోనొక్క విద్వాంసుడే వాచికాంగికాభినయ విశేషంబుల నవరసంబు లుట్టిపడునట్లు స్వరభేదంబుల నుపన్యసించి వేలకొలంది జనుల నుల్లాసపరచి నీతి బోధించుచు పరమేశ్వర భక్తి పరాయణుల జేయుచు దా నభీష్టార్థమును లందగలడు. వేయేల హరికథ యనునది యొక గొప్ప నంతర్థనము. ప్రతిభా శాలియగు హరిదాసు అనేక రకముల శ్రోతలకు వారి వారి రుచులనుబట్టి ఆనంద మిచ్చుచుండును. కవితారసము నవుళవించ గలుగువారికి తన కవిత్వము చేతను సంగీత ప్రియులకు తన పాటవల్లను లయకాండ్రకు క్లిష్టమైన ముక్తాయిలవల్లను యివేమియు నెరుగని వారికి చమత్కారమైన మాటల వల్లను, అందరిని నృత్య వైశద్యము వల్లను సంతోషపరచి సకల పండిత పామర రంజకము గానించును. ఇంకొక విశేషమేమనగా ఆడుచు పాడునప్పుడు మగవాడును మగవాడున

నిజ స్వరూపాలు

(3 వ పేజీ తర్వాయి)

వెనక్కు వెనక్కు జారుతూ గుమ్మస్టేషన్లోకి వచ్చి పడ్డాయి. స్టేషను బయలుదేరుతోంది. గొంతు చప్పి తారుణంగా పిలుస్తున్న సుగుణ అరుపులు స్టేషను గోడలకి కట్టివేసాయి. అలాగే ఊగి పడుతూ రైలు సాగిపోయింది. చిప్పి చిప్పి సుగుణ అలిసిపోయింది.

ఇప్పుడు కిక్కిరిక్కిరి మటుమాయం అయింది. సుగుణ పిచ్చిదిపోతోంది. ఎల్లాగోలాగు గడుపుకోగలను తానా అని వెర్రిదిపోతోంది. ప్రేమిస్తూనే బద్ధకంగా కేస్తుంది. వాడికెప్పుడూ పిట్టపనులు పూర్తి చేస్తుంది. తనపిల్లలు మేనమామకు సేవలూడుకోడు. తేలుపుట్టగొడుగుల్లా పెరుగుతున్నారని ఎప్పుడూ అలుగుతుంది. మందిలిస్తే కట్టకోడు. ఎవరితోనూ మాట్లాడడు. ఇక్కడ్కుప్పుడులగ్గా కూర్చుని గంటలతరబడి ఆలోచిస్తూ పుంటుంది. ఎప్పుడూ ఏదోదిగా పుంటుంది. రాత్రిళ్ళు సరిగా నిద్ర పోదు. గతచరిత్ర తలుచుకుంటూ ఏడుపుగుంటుంది. ఏంటోనిపిస్తుంటుంది. తనభర్తకు పెద్ద ఉద్యోగం రావాలని తలబాటపడ్డం, రేపు పరీక్షలో పాసాటం, ప్రభుత్వమువారు తమకోర్కులో రేపుని విదేశానికి పంపటానికి నిశ్చయించటం, ఇద్దరూ కూర్చుని మధురమైన కలలుకనటం, తరువాత విదేశంవెళ్లి తాకిక తెలియటం, ఏదో విపరీతాలు ఆవరించుకుంటుంటం, ఒక్కొక్క ఆలోచనే సుగుణ మనస్సును కలవరపెట్టిస్తోంది.

భర్త దగ్గర్నుంచి ఎప్పుడుపుత్తరం వస్తుందా అని అడుగుతూ ఎదురుచూస్తూ కూర్చుంటుంది మొదటి పుత్తరం రాగానే సుగుణ సంతోషానికి అంతులేదు. పదేపదే ఆపుత్తరాన్నే చదువుకుంటూ మురిసిపోయేది. నిజంగా తనభర్త తనదగ్గరకు వచ్చినట్లే భావించేది. మళ్ళీ ఉత్తరం వచ్చేదాక, ఆ ఉత్తరాన్నే ఎన్నిసార్లు చదివిందో అంతులేదు. రానురాను ఉత్తరాలు చదువుకుంటూ సంతోషించాలిసిందేగాని వారు ఎప్పుడు తిరిగివస్తారో వీసా అనుకుంటూవుండేది. కొత్తలో వచ్చిన పుత్తరాలు చదువుతుంటే తనభర్త తనచుటుప నిలబడ్డట్టే అనిపించింది. ఇప్పుడు ఆ పుత్తరాలు వట్టి కాగితపు ముక్కలుగా కనిపిస్తున్నాయి. వాటిల్లో జీవము లేదు. పుత్తరాలు చూస్తూనేవుంది.

చిట్టికి చిన్నచిన్నమాటలు వస్తున్నాయి. తప్పుటడుగులు వేస్తున్నాడు. కొడుకునుచూసి మురిసిపోతోంది. దూరాన వున్న భర్తనుగురించి ఆలోచించుకుంటోంది. రాత్రి ఎంత గడిచిందో తెలియటంలేదు. కంటిమీద కునుకు రానేరావటం లేదు. కళ్ళు ఎర్రబడ్డాయి. తల దిమ్ముగా వుంది. కాస్తంత కళ్ళుమూసింది. రెప్పలు అంటుకున్నాయి. క్షణంలోనే కెవ్వున కేకపెడుతూ ఆహాం తం లేచింది. గొంతు పరిశుచుకుంటూ అటూ ఇటూ భయంగా చూసింది. పక్కలో బిడ్డ పడుకొనివున్నాడు. తామచూసిన ఆదృశ్యాలుగాని, భర్త గాని అక్కడ లేరు. చిట్టిని ఒళ్లోకి తీసుకోవటమే వాన్నగారు అలాంటివారుకారు. చాలా మంచివారు. మళ్ళీ తిరిగివస్తారు. నిన్నుఎత్తుకుంటారు. నీకు కావలసినవి కొనిపెడతారు. ఏమో అంటోంది కాని అప్రయత్నంగా కళ్ళవెంట నీళ్ళు వస్తూనే వున్నాయి. ఇంత చెడ్డకలకు ఇర్థం ఏమిటి? నిజంగానే వస్తు మరణపోయారా! ఆలోచిస్తున్న కొద్దీ అయోమయంగా! వుంది. మనస్సు చెదిరిపోతోంది. విదేశాలకు వెళ్ళిన మనవాళ్ళనుగురించి రకరకాలుగా చెప్పుకుంటున్నారు. పరిస్థితుల ప్రభావంలోపడి పోతారని ఒక వాడుక వుంది. సుగుణకు ఒక్కక్షణంలో విచారం, మరుక్షణంలో ధైర్యం వస్తున్నాయి. ఎటూ తోచటంలేదు శరీరము జీర్ణించిపోతోంది. చిట్టిచిక్కి శల్యమై పోయాడు. ఎవ రెప్పుడొస్తారా ఘనసుకు నిలకడ కుదరటంలేదు. తనభర్త ఎప్పుడువస్తాడా అని తహతహలాడిపోతోంది. నిత్యమూ తన భర్త విషయమే తలచుకుంటూ, ఆవేదన పడుతోంది. తనభర్త విదేశాల్లో ఏవిధంగా పుంటున్నాడోనని ఉహించుకుంటూ కలవరపడిపోతోంది. అలోచిస్తున్నకొద్దీ అన్ని చెడుఆలోచనలేవస్తాయి సుగుణ పు బాధపెడుతున్నాయి. క్షణంకూడా వుండలేక పోతోంది. కానీపు చిట్టినిచూస్తూ గుండెబాదుకొని ఏడుస్తుంది. కానీపు తన భావిజీవితాన్ని ఊహించుకుంటూ తనపడిపోతుంది.

రోజులు గడుస్తున్నకొద్దీ సుగుణమనస్సు పరిపరివిధాల పోతోంది. ప్రతిరోజూ ఏదో పీడ కలలే వస్తున్నాయి. తాను అనుకుంటున్నట్లుగానే కలలు వస్తున్నాయి. మనస్సు మరింత బాధపడిపోతోంది. ఇక తనజీవితం ఏలాగవాలి? తనను నలుగురు ఏవిధంగా చూస్తారు? ఈ ఏయోగానికి వచ్చిందేమో ఈ విదేశాల చదువు అనుకుంటూ పరిపరివిధాల బాధపడుతోంది. నిత్యమూ భర్త ఫోటో తన కెదురుగా పెట్టుకొని ఒక పూలమాల వేస్తుంది. దేవుడ్ని ప్రార్థించిమ్మని ప్రార్థిస్తుంది. తన మనస్సులో పడుతున్న ఆవేదనంతా పైకి చెప్పుకుంటుంది. తనభర్త ఫోటో కళ్ళకు కద్దుకోంటే, ఉదయమల్లా ఏమీ చెయ్యకుండా పోయింది. తన హృదయమంతా తనభర్తలోనేనిండిపోయింది. తనకళ్ళల్లోకి వచ్చినీళ్ళు ఆగనిపోయింది. ఎప్పుడు పుత్తరం వ్రాసినా వలాంటప్పుడు వస్తున్నట్లు వ్రాయుడు. సుగుణ వస్తానుపుత్తరాలు వ్రాసినా మీరు ఎప్పుడువచ్చేది వ్రాయుమనే. ఈ విషయము మీపోయింది మగతా విషయాలు వ్రాస్తాడు శేషు. అమ్మక్కు ఎందుకు వ్రాయుడులని సుగుణ దిగులుతో క్రుంగిపోతోంది.

అవాడు గుల్లోకి వెళ్ళవచ్చింది. మనసారా దేవుణ్ణి ప్రార్థించుకొంది. తనభర్తను తనదగ్గరగా చెయ్యమని ఎంతో ప్రాదేయపడింది. భర్త యింటికిరాగానే ఏమేమో చేస్తానని మొక్కుకుంది. చిట్టిని పెట్టుకొని పడుకుంది. వానజల్లు కిటికీలోంచి బ్రంగా కొడుతూనేవుంది. తలుపులు రెండూ బిగించేసింది. పక్కకి చుట్టి కప్పుకుంది. ఇంకా బాగా ప్రొద్దుకనేలేదు. పొందరాలే అన్నంతసేపు పండుకునేటప్పటికి అర్ధరాత్రి అయినట్లు అనిపించింది.

సంధ్యాకవళంఅంటూ, కిటికీలో ఉచ్చగాడు అరుస్తున్నాడు. సుగుణ మేకూడా లేవబ్బాసికి బద్ధకించి అట్లాగే పడుకుంది. రాని అరను గట్టిగా తలుపుదగ్గర అరుస్తున్నాడు. ప్రొద్దున్నపుంచి ఏమీ తినలేదు. వాన కురుస్తోంది లచలి వేస్తోంది. కాస్తంత పెట్టండి.ఎంతో పుణ్యముంటుంది' అంటూ, ఎంతబాగా ప్రాదేయపడుతున్నాడు. సుగుణమనస్సు ఇచ్చే కరిగిపోయింది. పంటింట్లోకివెళ్ళి ఇంత అన్నం, పచ్చడి తీసుకువచ్చి కిటికీలోనుంచి తీసింది.

ఉచ్చగాడు సుగుణ వడిపోతున్నాడు. లాగా పొక్కా తొడుక్కున్నాడు. ముంగురులమీద నుంచి వానచుక్కలు కారుతుంటే చేత్తో తుడుచుకుంటున్నాడు. గొంగళిలాంటిది ఒకటి కప్పుకుని వున్నాడు. సుగుణను చూస్తూ నిలబడిపోయాడు.

"ఈ అన్నం ఎక్కడికి తీసుకువెళతాను,ఎక్కడ తింటాను! కాస్తంతమజ్జిగ పొయ్యకపోయావా! ఇక్కడే తిని వెళ్ళిపోతాను" అన్నాడు.

సుగుణ మారు మాటాడలేకపోయింది.

పసిరలో కూర్చున్నాడు. అంత నిరీక్ష సమయంలో మనిషి మనిషి గుర్తుపట్టేటట్టు లేదు. పిచ్చి పిచ్చి వెంట్రుకల్లో ఆ ఉచ్చగాని మొహం ఇచ్చే కనిపించి మాయమై పోతున్నట్లని పించింది.

'నువ్వు నీ భర్తనుగురించి దిగులుపెట్టుకున్నావు కాదు' అన్నాడు ఒక్కక్షణం ఆగి.

'అవును' అన్నది ఆదుర్దాగా సుగుణ.

'ఏమీ దిగులు పడనక్కరలేదు. నీ భర్త నీదగ్గరకు వస్తాడు' అన్నాడు.

'వస్తాడు' అన్నది ఆవేశంగా.

ఆ ఉచ్చగాడు వెటిగా పెద్ద పెట్టి నవ్వాడు.

సుగుణకు ఏమీ అర్థంకాలేదు. ఏదిబాగా నవ్వు అనుకుంది.

'నిజంగా వస్తాడనుకుంటున్నావు. ఎంత వెర్రి దానవు. నీ భర్త నీదగ్గరకు తిరిగి రావటమా? ఇది కలలోని వార్త. నాకు తెలుసు....' అంటూ లేచాడు.

సుగుణ విచారంగా,నిపిదంగా లేచి నిలబడింది.

బైట పెద్ద పెట్టున వర్షం కురుస్తోంది.

అతను బైటికి పోవాల్సా వీలుపడటంలేదు.

'నిజంగా రారా!....' అంటూ ముందుకువచ్చి అడిగింది సుగుణ.

అతను మళ్ళీ వికటంగా నవ్వాడు. సుగుణకు ఒళ్ళు తెలియలేదు. అతనివంకే నిశ్చేష్టురాలై చూస్తూ నిలబడిపోయింది. గాలిజోరు ఎక్కువై తలుపులు ఫెళ ఫెళ కొట్టుకుంటున్నాయి. ఆ నిసురుకు అగలేక సుగుణ లోపలికి వచ్చింది. అతను అప్రయత్నంగా లోపలికి అడుగువేశాడు. సుగుణ ఏమీ మాటాడలేకపోయింది. అతను సుగుణను వాలా దగ్గరగా చూస్తున్నాడు. ఆమె శరీరం కంపించిపోయింది. ఆక్షణంలో ఆమె మనస్సులో ఎన్నెన్నో ఆలోచనలు మదులు తిరుగుతూ వచ్చి దాడి చేసినినాయి.

'నీ చెయ్యేది'అంటూ సుగుణ చెయ్యి పట్టుకున్నాడు.

సుగుణ చెయ్యి వాసి ఇచ్చింది. అతను చేతిలోకి తీవ్రంగా చూస్తున్నాయి. ఏమి చెపుతాడా అని ఆరాటపడుతోంది.

'నీభర్త!.....' అంటూ నవ్వాడు.

ఆమెకు ఒళ్ళు జలదరించింది. మనస్సు వికలమైపోయింది. ఉరుములు మెరుపులు ఆకాశంలో తీవ్రంగా అట్టహాసం చేస్తున్నాయి. నిశీథంలో చలి తీవ్రంగా బాధపెడుతోంది. ఆ ఉచ్చగానికి ఒళ్ళు తెలియలేదు. సుగుణకు మనస్సులోమనస్సు లేదు. ప్రకృతి శక్తులు విజృంభించినాయి. శారీరక దుర్బల్యాలు, మనస్సుల్ని క్రుంగదీసేసినాయి.

సుగుణకు పూర్తిగా తెలియవచ్చేటప్పటికి, ఆ ఉచ్చగాడు అక్కడలేడు. పైట పాడుకోలు అగిపోయింది. చిట్టి గాఢంగా మంచంలో నిద్ర పోతున్నాడు. అటూ ఇటూ చూసింది. ఎంత గాలాలాడేసింది. రెండుచేతులు మొహాన పెట్టుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. విస్తుత్తుగా లేచి పీట తలుపు వేసేసింది. ఇంకా బాగా ప్రొద్దు వస్తుట్టు కనిపించింది. కాళ్ళూ చేతులు నిలవటం లేదు. తల్లడిల్కిపోతోంది. క్షణంలో శేషు కళ్ళల్లో మెదులుతున్నాడు. మరుక్షణంలో ఆ ఉచ్చగాడు కనిపించి ఎగతాళిచేస్తున్నట్లు నవ్వుతున్నాడు. సుగుణకు పిచ్చి ఎత్తినట్లుంటుంది. ఏమి చెయ్యాలో తోచడంలేదు.అంతా అయోమయంగా వుంది. తలుచుకుంటుంటే, గుండె ఆదిరిపోతోంది. తన్నుకుపోతోంది. తీవ్రంగా బాధపడిపోతోంది. రేపు భర్తవస్తే తాను మోహం చూపించటం ఎట్లా అని అలిసిపోతోంది. వెలుగులో తన మొహం ఎట్లా చూపించటమా అని తపనపడిపోతోంది. తన ఆలోచనల్లో కాలం కలిసిపోయింది. భళ్ళున వెల్లారింది. సుగుణగుండె జల్లుమంది. చిట్టి కెవ్వుమని కేకపెట్టి లేచాడు.

ఎమిటి అవుతోంది. లేత ఎండ పాక్కుంటూ అంతా వచ్చిపడుతోంది. చిట్టి వాడికి అంతా వచార్లు చేస్తున్నాడు. సుగుణ, భర్తఫోటోను తన హృదయంహద పెట్టుకుని, పెద్ద నిట్టూర్పు విడుస్తోంది. ఆ ఫోటోను రెండుచేతుల్తో పట్టుకుని దానివంకే చూస్తూ, విబ్బరంగా రెండుగులు వీధిగుమ్మంవైపుకు వేసిందో లేదో, శేషు ఎదురుగా వచ్చి నిలబడి వున్నాడు. ఒక చేత్తో సంచిని పట్టుకునిఉన్నాడు. రెండో చేత్తో పెట్టెను పట్టుకుని వున్నాడు. నిశ్చలంగా సుగుణ కళ్ళల్లోకి చిరునవ్వులు విసురుతూ, శేషు చూస్తూ నిలబడిపోయాడు. సుగుణ నిర్జీవురాలై పోయింది. తాను నమ్మలేక పోయింది. తన భర్త తనాడు వస్తాడని అనుకోలేదు. కళ్ళు పెద్దవిచేసుకుంది, పెద్దగా నిట్టూర్పు విడుస్తోంది. శరీరంలోని పటుకు పుట్టుకొస్తోంది. భర్త మొహంలోకి నిటారుగా చూడలేకపోయింది. ఒళ్ళంతా కంపించిపోతోంది. ఎన్నాళ్ళబట్టో భర్త ఎప్పుడువస్తాడా అని ఎదురుచూస్తున్న సుగుణ, నిజంగా తనభర్త తన ఎదుట నిలబడేటప్పటికి బిక్కమాటుకూడా మాట్లాడలేక పోయింది. తాను నేరస్తురాలుగా నిలబడిపోయింది.ఏమిమాట్లాడటానికి మొహం వెల్లటంలేదు. 'తన భర్తకు తన విషయము తెలిస్తే, తనను క్షమిస్తారా ? తన గతేమిటి ముందు ముందు, అనుకుంటూ ఆ క్షణంలో కరకరలాగా ఆలోచనలు మెదడులోకి వచ్చేస్తున్నాయి. వన లుపుకోలేక పోయింది. పొర్లుకొస్తున్న ఉద్వేగాన్ని అరికట్టలేకపోయింది. అమాంతం శేషు కాళ్లమీద పడి, 'నన్ను క్షమించండి, నన్ను క్షమించండి' అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది సుగుణ.

శేషు, భార్యను రెండుచేతుల్తో లేవదీశాడు. సుగుణ కళ్ళల్లోకి చూసి నవ్వాడు. సుగుణ మొహం చూపించలేకపోయింది. పెద్దపెట్టున ఏడుస్తూనే, నన్ను క్షమించండి అంటూ ప్రాదేయపడింది.

'సుగుణా! సుగుణా!....వానంక చూడు! నీ తప్పేమీలేదు.... అంటూ శేషు, భార్య రెండు చేతుల్లో పట్టుకుని గట్టిగా హృదయానికి ఒత్తుకున్నాడు.

సుగుణ పెద్దపెట్టున ఏడుస్తూనేవుంది.

తన భర్తకు తన విషయము తెలిసిపట్టు

ఇరాక్ అధికార వాణిజ్య రాయబారవర్గ సభ్యులు సెప్టెంబరు 10 న న్యూఢిల్లీ పాలం విమానాశ్రయంలోకి రాగానే తీసినప్పటిఫొటో. దౌత్య అసోసియేషన్ డైరెక్టరు జెనరల్ సయ్యద్ అబ్దుల్‌హమీద్ హుసేన్ అల్-నసీర్ ఈ రాయబారవర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

పంచశుద్ధి ప్రణాళిక ద్వారా ప్రజల ఆరోగ్యాభివృద్ధి

శ్రీ గాంధిమహాత్ముని చే ప్రారంభింపబడిన సర్వోదయ ఉద్యమముయొక్క ఉద్దేశములో ప్రధానమైనది గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణము. దేశములో దరిద్రము, అధికమైన జన సమ్మర్దము, అపరిశుభ్రత మొదలగునవి ప్రజల ఆరోగ్యమును చెడగొట్టుటకు కొంతవరకు కారణములు అయినను, ప్రజల ఆహార విహారములలో నేర్పడిన కొన్ని దురభ్యాసములు, అనేక వ్యాధుల వ్యాపకమునకు కారణములుగా నున్నవని చెప్పవచ్చును.

ఉన్నవారలు ఉందని యెక్కువగా మెక్కుటయును

లేనివారి అర్థాన్నమై అనేక రోగములకు కారణము!!

ఈ రోజులలో వొక్కప్రక్కను దురభ్యాసముల చేత వ్యాధులు ఎక్కువ అగుచుండగా, వాటికి కారణములగు ఆదురభ్యాసములను మాన్పించుటకు తగినంత ప్రయత్నములు చేయక, రెండవ ప్రక్కను ఆస్పత్రులను ఎక్కువ చేయుటకు ప్రయత్నించుచున్నారు. గ్రామములలోకూడా, కాఫీ, టీ, చిరుతిండి దుకాణములు వ్యాపించి, వేళతప్పిన భోజనములకు సమకారము లగుచున్నవి. పాగాకు చుట్టలు, సిగరెట్టులు వాని నుపయోగించుటవలన శరీరము దుర్బలమగుటయు, అనేక రకములగు వ్యాధులు పొచ్చుపడుటయు మనము చూచుచున్నాము. క్రీస్తుమునుల ఆరోగ్యమును పంపాదించుటకు చూపారుగల వ్యాయామ శాలలు దేశమందు క్రీడా రంగములను తగ్గిపోవుచున్నవి, మందుకిచ్చే డబ్బు మంగళికియ్యు — అని తెలుగులో వొక సామెత గలదు — అనగా — మానె చక్కగా పూసి, పర్దజేసి — స్నానము చేసినయెడల అనేక వ్యాధులు దగ్గరకు రావు. వైద్యులలోను, మందులలోను అవసర మందడు. పాలకాలము మందమున దేశములో అభ్యాసములోనున్న ఆసనము లను పురుషులును స్త్రీలుకూడా అభ్యసించి వచ్చును. ఇందులకు ఖర్చు ఏమియు అవసరము లేదు. ఆసనముల అభ్యాసముచేత దీర్ఘాయువును, అభివృద్ధి యగుటయేగాక ఇంద్రియముల చపలత్వమును నిగ్రహించు శక్తికూడా కలుగును.

"మన శరీర బలమే—మన జాతియొక్క బలము".

ఈ పరిస్థితులనుజూచి, జాతీయ ఆరోగ్యమును రక్షించు నిమిత్తమై "ఆరోగ్యయాత్ర" లను పేరుతో నేను నాయొక్క 58 వ జన్మదినోత్సవ సందర్భమున అనగా 1938 వ సంవత్సరము మార్చి మూడవ తేదీని మద్రాసు పట్టణమున ఈ ఉద్యమమును ప్రారంభించితిని.

1939 వ సంవత్సరమున నేను బెజవాడ ప్రాంతమునందలి గ్రామములలో ఆరోగ్య యాత్రలుజరుపుచుండగాబేసిక్ విద్యావిధానమును నడుపుచున్న శ్రీ ఆర్య నాయగం, ఆప్తదేవిగార్లు, నా ఉద్యమమును చూచిరి. వారు ఆరోగ్యయాత్రవిషయమై శ్రీ గాంధిజీ గారితో చెప్పిరి.

అంతట గాంధిజీనన్ను సేవాగ్రామమునకు ఆహ్వానించి నాయొక్క ఉద్యమమును ఆచరణ మందు జరుపవలసినదని, కోరిరి. మూలికావనమును సేవాగ్రామములో పెంచుటకుకూడా, ప్రారంభించితిమి. ఆయుర్వేదాభివృద్ధికై పథకములను తయారు చేసితిమి. గ్రామ వైద్యమాన్యులును అనుగ్రహమును తయారు చేయుటకు ప్రారంభించితిని. అంతట రాజకీయ పరిస్థితులు మారుటచేత, నేను తలచిన ఆరోగ్య యాత్ర అప్పుడు దేశవ్యాప్తము కాలేదు.

ఇప్పుడు మనకు సంపూర్ణ స్వాతంత్ర్యము వచ్చినతరువాత గత రెండు సంవత్సరములనుండి పశ్చిమ గోదావరి జిల్లాలో దెందులూరు ఫిర్కాలో 40 గ్రామములలో మారుగురు వైద్యుల సహాయముతో ఆరోగ్య యాత్ర ద్వారా ఆరోగ్య ప్రచారమును జరిపితిమి. ప్రజలు మిక్కిలి యుత్సాహముతో పాల్గొనిరి. అక్కడ జరిగిన ఆరోగ్య యాత్రా కార్యక్రమము నిజమగా— ప్రజలు తమ శరీరముయొక్కయు,తమరు నివసించు ప్రదేశముల యొక్కయు, పరిశుభ్రతయొక్క విలువను గ్రహించునట్లు ప్రచారముచేయుట.

2) ఆత్మవిశ్వాసము, ఆత్మ విశ్వాసము, ఆత్మ త్యాగము, స్వయం సహాయములను నాలుగు సాధనముల మూలమున శ్రేష్ఠమైన ఆరోగ్యమును సంపాదించి, వానిద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకొనుట.

(3) ఈషధముగా నాదరించునట్లు వృక్షముల నుండియు, ప్రజాసంఘముల నుండియు ప్రమాణములు తీసుకొనుట.

(4) వైద్యుని నుండియు, తాను వ్యాయామము, ఆసనములు, మర్దనము, అభ్యంగము, సద్వృత్తము, స్వస్థవృత్తములను ప్రాప్తింపచేదనునియు దేహశుద్ధి, దేశశుద్ధి, ఆహారశుద్ధి, మనశ్శుద్ధి, ఆత్మశుద్ధి యను పంచశుద్ధి ప్రణాళికను ప్రబోధించి, ప్రజలయందు శ్రేష్ఠమైన ఆరోగ్యమును పెంపొందించెదనని యు ప్రమాణమును తీసుకొనుట.

(5) త్రాగెడి నీటిని చెడగొట్టకుండునట్లును, చెత్త చెదారములను అటునిటు పారవేయక వానిని కాల్చి బూడిదచేసిగాని, గోతులలో పూడ్చి యెరువు చేసిగాని తొలగించుట, పశువుల మలమూత్రాలను, పచ్చి ఆకులను పూడ్చి కంపోస్టు ఎరువును తయారు చేయుట, దంపుడు బియ్యము, గానుగనూనె, చేనేత బట్టలు మొదలగు గ్రామపరిశ్రమలను ప్రోత్సహించునట్లును, ప్రజలనుండి ప్రమాణము తీసుకొనుట.

(6) ఆహారపదార్థములను అధికముగఉత్పత్తి చేయుటయు, వానిని దురాశా కాకుండాపాడుపు చేయుటయు, దేశశక్తి పూరితమైన కార్యక్రమగా తలచుట, పుష్టికరమైన ఆహారములను, టీ, కాఫీ లకు బదులుగా జాతీయ పానీయమగు ప్రజలు ఉపయోగించునట్లు ప్రజలను ప్రోత్సాహము చేయుట, బాలబాలికలయందు ఆటల పోటీలు ప్రోత్సహించుట.

8) ప్రతిగ్రామమునందు స్వయంసేవా దళమును ఆరోగ్యకరమైన పాత్రమును స్థాపించి వానిద్వారా ఆరోగ్య విధిని మమాలచేయుట.

9) ప్రతిగ్రామమునందును కనీసము, ఒక యుకరా నేలను మూలికా వనమునకై ప్రత్యేకించుట.

10) ప్రతిగ్రామమునందును అభ్యసము మూలికలను సంగ్రహించి ప్రచారించుట, వీని ఉపయోగములనుగూర్చి ప్రజలకు బోధించుట.

11) ప్రతిగ్రామమునందును ఆరోగ్య కేంద్రములను సాధ్యమైనచోట్ల ఆసుపత్రులను ఆయుర్వేదవైద్యులకుటుంబమును స్థాపించి వానిద్వారా పంచశుద్ధి ప్రణాళికను ప్రచారముచేసి వ్యాధిరోధమును చేయుట.

12) గ్రామములలో ఆదర్శ ప్రాయముగా ప్రవర్తించువారిని ఉత్సవ సమయములందు సభలలో తాంబూలాదులతో సత్కరించుట. ఆరోగ్య యాత్రాదినములలో ప్రతిదినమును ఉదయమున ఆరోగ్య సంకీర్తనమును, ఆదేశమయము నందు గ్రామమంతయు పరిశుభ్రము చేయుటయు జరుపబడును. తరువాత ఉచితముగా వైద్యులచేరోగులకు సలహాలు ఇయ్యబడును. మధ్యాహ్నము ఇష్టాగోష్ఠి సభలును, సాయంకాలము వ్యాయామ క్రీడల పోటీలును, బహిరంగ సభలలో ఆరోగ్య ప్రచారమును జరుగును.

పశ్చిమ గోదావరిజిల్లా దెందులూరు ఫిర్కా నలుబది గ్రామములలోను జరుపబడిన ఆరోగ్య యాత్రతో సుమారు 10,000 మంది ప్రజలకండి ప్రమాణ పత్రములు తీసుకొనబడినవి. ఈ ఆరోగ్యయాత్రా ఫలితముగా ఆంధ్రప్రదేశ్ సర్కారువారు నానలహా ననుసరించి, 2266 నెంబరు జి. ఓ. ను 30 అక్టోబరు 1958 సంవత్సరము తేదిని జారీచేయుచిరి. ఈ జి. ఓ. ను ననుసరించి గ్రామ వైద్యుని సహాయముతోను, ప్రజల ప్రోత్సాహముతోను, గ్రామములలో ఆరోగ్య కేంద్రములను, ఆయుర్వేద గురుకులములను స్థాపించినయెడల వాటికి సర్కారువారు ధనసహాయమును, ఉచితముగా కరపత్రములు, పరికరములు ఆయా ప్రదేశములలో సామాన్య మునుండు రోగములను చికిత్సను చేయుటకు ఉపయోగించు మందులుగల యొక మందుపెట్టె మొదలగు ఇతర సహాయములను చేయుదుమని ప్రకటించియున్నారు. మన మంత్రులును, మన గవర్నరుగారును శ్రీ భీమసేన్‌సచార్‌గారును, శాసన సభాధ్యక్షులగు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారును స్వయముగా ఆరోగ్య యాత్రలో పాల్గొని ఈ ఉద్యమమును అధికముగా పొగడియున్నారు. కేంద్ర ఆరోగ్యమంత్రియగు డి. పి. కర్మార్కరుగారును, ఇండియా ప్రెసిడెంట్‌గారగు బాబూ రాజేంద్రప్రసాద్‌గారును, ఉత్తరప్రదేశ్ గవర్నరు అగు పి. వి. గిరిగారు మొదలగువారు విరాళములను పంపి ఆరోగ్య యాత్రా ఉద్యమమును మిక్కిలి శ్లాఘించియున్నారు.

ప్రస్తుతము ఆరోగ్యయాత్రను రాగల అక్టోబరునెలలో గాంధిజయంతి సందర్భమున దేశవ్యాప్తముగా ఆంధ్రదేశమునందలి 20 జిల్లాలలో మన మంత్రుల పాదయాత్ర ననుసరించి జరుపుటకు తీర్మానింపబడినది.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ ఉద్యమమునకు సంబంధించిన హైదరాబాదుకు సమీపమున శివరాంపల్లి గ్రామమునందున్న గ్రామసేవాశ్రమము నందు ఆగస్టు రెండవ తేదీ పాయంకాలమున జరిగిన సభయందు గ్రామసేవాశ్రమమునకు చుట్టునుండు 15 గ్రామములలో ఆరోగ్య యాత్రద్వారా తీర్చబడిన ప్రచారము గాంధిజయంతి ఉత్సవముతో పాటు జరుపుటకును, ఆంధ్రప్రదేశమున 20 జిల్లాల యందును సర్వోదయ కేంద్రములద్వారా అక్టోబరు నెల అంతయు ఆరోగ్య ప్రచారము జరుపుటకును తీర్మానింపబడినది.

ప్రజలును, ప్రజా ప్రతినిధులగు శాసన సభ్యులును, ముఖ్యులును గ్రామసేవాధ్యక్షులును ఈ యాత్రలో పాల్గొని లోగిలివారణక్షి సహాయ పడగలరని ఆశించదగునున్నను.

రోగులును రానియక తరిమెడి మార్గము లేదా విమతీ! మన పూజ్యార్యులు చూపిన ధర్మపథమున జనుడిరో!!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టెక్నికల్ పరీక్షలు

ఇంజనీరింగ్ సబ్జెక్టు ఫలితాలు

హైదరాబాద్, సెప్టెంబరు 10:— 1959 ఏప్రిలలో జరిగిన ప్రభుత్వ టెక్నికల్—ఇంజనీరింగ్ పాఠ్యశాలలో—పరీక్షలలో ఈ క్రింది అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రభుత్వ టెక్నికల్‌పరీక్ష డైరెక్టరు ప్రకటిస్తున్నారు.

మిల్లింగ్ డ్రాయింగ్ అండ్ స్పెసిఫికేషన్స్ లోయర్ గ్రేడ్, మొదటితరగతి:

కాకినాడ: 1317, 1322.
ఏలూరు: 2205.
బందరు: 3138.
విజయవాడ: 3873, 3950.
కర్నూలు: 5540.

రెండవ తరగతి:

బరంపురం: 20, 21, 29.
శ్రీకాకుళం: ఎవరూ ప్యాసుకాలేదు.
విశాఖపట్టణం: 719, 729, 731, 732, 751, 757, 758, 760, 761, 763, 781, 792.
కాకినాడ: 1282, 1284, 1286, 1287, 1289, 1290, 1296, 1302, 1310, 1315, 1318.
రాజమండ్రి: 1910.
ఏలూరు: 2175, 2176, 2182, 2183, 2185, 2188, 2189, 2191, 2192, 2194, 2195, 2196, 2199, 2200, 2202, 2203, 2207, 2210.
బందరు: 3113, 3116, 3117, 3118, 3119, 3125, 3126, 3127, 3129, 3132, 3133, 3134, 3135, 3139, 3140, 3141, 3143, 3145, 3147, 3149, 3152, 3153, 3157, 3158, 3159, 3163, 3164, 3166, 3167, 3168, 3169, 3170, 3171.
విజయవాడ: 3778, 3794, 3815, 3817, 3819, 3820, 3821, 3822, 3823, 3827, 3828, 3829, 3834, 3835, 3836, 3841, 3842, 3843, 3846, 3847, 3849, 3855, 3862, 3883, 3884, 3888, 3938, 3939, 3951.
గుంటూరు: 4488, 4492, 4494, 4496, 4503, 4512, 4513, 4517, 4518, 4520, 4521, 4523, 4526, 4532, 4536, 4537, 4539, 4548, 4561, 4562, 4565, 4566, 4571, 4578, 4585, 4587, 4588, 4614, 4615, 4622, 4623, 4629, 4634, 4635.
బాపట్ల: 4859.
నెల్లూరు: 5206, 5208, 5214, 5223, 5229, 5239, 5240, 5245, 5253.
కర్నూలు: 5538, 5550, 5553, 5555, 5559, 5562, 5566, 5571, 5573, 5582, 5589, 5591.
అనంతపురం: 5847, 5852, 5856, 5861, 5872.
కడప: 6064, 6075, 6077, 6078, 6081, 6083, 6088, 6089.
చిత్తూరు: 6261, 6264.
హైదరాబాద్: 6510, 6514, 6518, 6572, 6591, 6593, 6603, 6605, 6607, 6609, 6618, 6621, 6623, 6630, 6655, 6664, 6666, 6669, 6670, 6671, 6678, 6680, 6690, 6702, 6716, 6719.

హయ్యర్ గ్రేడ్ మొదటితరగతి:

ఎవరూ లేరు.

హయ్యర్ గ్రేడ్ రెండవతరగతి:

శ్రీకాకుళం, విశాఖపట్టణం, రాజమండ్రి, ఎవరూ ప్యాసుకాలేదు.
ఏలూరు: 2186.
బందరు: 3151.
విజయవాడ: 3809, 3940, 3941, 3942, 3943. 3967, 3981, 3992.
గుంటూరు: ఎవరూ ప్యాసుకాలేదు.
నెల్లూరు: 5228, 5252.
కర్నూలు: 5561.
అనంతపురం: 5857, 5858.
హైదరాబాద్: 6594.
3993 రిజిస్టరీ నెంబరు పరీక్షలు నిలుపు చేయబడ్డాయి.

ఎట్టువర్కు, రోడ్‌మేకింగ్ లోయర్ మొదటితరగతి:

విశాఖపట్టణం: 746, 789.
అనంతపురం: 5872.
చిత్తూరు: 6262.

రెండవ తరగతి:

బరంపురం, శ్రీకాకుళం ఎవరూ ప్యాసు కాలేదు.
విశాఖపట్టణం: 726, 729, 735, 749, 750, 753, 756, 757, 758. 760, 763, 764, 787, 793.
కాకినాడ: 1281, 1284, 1285, 1287, 1289, 1290, 1293, 1297, 1298, 1299, 1302. 1303, 1313, 1319, 1322.
రాజమండ్రి: ఎవరూ ప్యాసుకాలేదు.
ఏలూరు: 2180, 2188, 2191, 2192, 2193, 2194, 2195, 2197, 2200, 2202, 2203, 2205, 2210.
బందరు: 3115, 3127, 3130, 3132, 3134, 3135, 3136, 3141, 3149, 3151, 3153.
విజయవాడ: 3771, 3776, 3780, 3783, 3786, 3788, 3789, 3790, 3791, 3792, 3793, 3794, 3815, 3817, 3822, 3823, 3830, 3832, 3834, 3835, 3836, 3838, 3842, 3847, 3849, 3855, 3885, 3887, 3889, 3900, 3901, 3906, 3911, 3930, 3935, 3945, 3949, 3953, 3957, 3968, 3979.
గుంటూరు: 4559,